క్లుప్తంగా

ప్రతిభ పురస్కారాల ప్రదానం



నిజామాబాద్‌నాగారం: నగరంలోని ఆదర్శన గర్ మేరు భవనంలో ఆదివారం 'మేవా' మేరు ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలువురు విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు ప్రదానం చేశారు. ఇటీవల వెలువడిన 10వ తరగతి, ఇంటర్మీడియట్‌లో అత్యధిక మార్కులు సాధించిన 24మంది మేరు విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందజేసి శాలువలతో సన్మానించారు. మేవా అధ్యక్షుడు కీర్తి సుదర్శన్, జిల్లా మేరు సంఘ అధ్యక్షుడు హన్మంతరావు, పోల్కం గంగాకిషన్, కొట్టూరు దేవదాస్, కొట్టూరు చంద్రకాంత్, మంతెన దశరథ్, ఎన్ను సుదర్శన్, దీకొండ సుధీర్, రాయి మోహన్, మాడిషెట్టి లక్మన్, దర్పస్తు గంగాధర్, అనిల్ ప్రసాద్, రాజులదేవ్ భాస్కర్, బుర్ర సాయిబాబా, కొట్టూరు శ్రీనివాస్, కొత్తకొండ సుజాత, సూర్యప్రకాష్, దీకొండ తిరుపతి, కొట్టూరు గంగాధర్ పాల్గొన్నారు.

'లయన్స్ క్లబ్ ఇందూర్'కు అవార్డులు



నిజామాబాద్‌నాగారం: నగర శివారులోని అమృత గార్డెన్స్‌లో ఆదివారం 2023–24 సంవత్సరానికి గానూ ఉత్తమ సేవలందించిన లయన్స్ క్లబ్‌కు లయన్స్ డిస్ట్రిక్ట్ 320 డీ ఆధ్వర్యంలో జిల్లా గవర్నర్ లక్ష్మి జిల్లాస్థాయి అవార్డులు ప్రధానం చేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్‌కు అత్యుత్తమ క్లబ్ అవార్డు దక్కింది. ఉత్తమ అధ్యక్షుడిగా జిల్కర్ విజయానంద్, కార్యదర్శిగా చింతల గంగాదాస్, జోన్ ఆఫీసర్‌గా రమేష్ బాబు అవార్డు సాధించారు. జిల్లా కేబినెట్ ఆఫీసర్లు దీకొండ యాదగిరి, లక్ష్మి నారాయణ, కరిపె రవీందర్, గురుప్రసాద్, టిసత్యనారాయణలు వివిధ విభాగాలలో అవార్డులు కైవసం చేసుకున్నారు. ఉమెన్ ఎంపవర్మెంట్, పేషెంట్ సపోర్ట్, హంగర్ రిలీఫ్, స్కూల్ సపోర్ట్, అవేర్‌నెస్ కార్యక్రమాల నిర్వహణ తదితర సేవా విభాగాల్లో ఇందూరు క్లబ్‌కు అవార్డులు దక్కాయి. జిల్లా అదనపు గవర్నర్లు నగేష్, అమర్నాథ్, క్లబ్ ప్రతినిధులు విజయానంద్, యాదగిరి, గంగాదాస్, భజరంగ్‌దేవల్, గర్దాస్ శంకర్ పాల్గొన్నారు

నేడు రైతు సమస్యలపై సదస్సు



ఖలీల్‌వాడి: హైదరాబాద్‌లో సోమవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రైతు సమస్యలపై సదస్సు నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది వెంకట్రాములు తెలిపారు. నగరంలోని నాందేవ్‌వాడలోని సీపీఎం కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సదస్సు కారణంగా జిల్లాలో జూన్ 9, 10తేదీలలో జరిగే రాష్ట్ర కమిటీ సమావేశాలను ఈ నెల 23, 24లో నిర్వహిస్తామన్నారు. ఖరీఫ్ సీజన్‌లో వ్యవసాయ పనులు ప్రారంభం కావడంతో రైతు కూలీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడానికి సోమవారం సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సదస్సుకు గ్రామీణ అభివృద్ధి శాఖ, పంచాయతీరాజ్ శాఖ మాత్యులు సీతక్క, వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వెంకట్, రాష్ట్ర అధ్యక్షుడు నాగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్రాములు, ప్రసాద్, బొప్పని పద్మ హాజరవుతున్నారన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు గోశం లక్ష్మి, సహాయ కార్యదర్శి నాగుల గోవర్ధన్, సాయిలు, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

నీట్ పేపర్ లీకేజ్‌పై విచారణ జరపాలి

నిజామాబాద్‌అర్బన్: నీట్ పరీక్ష ఫలితాలపై అనేక అనుమానాలు వెలువడుతున్న తరుణంలో పరీక్ష నిర్వహించిన తీరుపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం డిమాండ్ చేశారు. నగరంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల ప్రకటించిన ఫలితాల్లో అనేక అవకతవకలు జరిగాయని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారన్నారు. తక్షణమే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి పరీక్ష రాసిన మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

స్కూల్ డ్రెస్సుల పంపిణీ

ఎడపల్లి(బోధన్): జాన్కంపేట్, నెహ్రూనగర్‌లోని ప్రాథమిక పాఠశాలలతో పాటు హైస్కూల్‌లోని విద్యార్థులకు ఆదివారం స్కూల్ డ్రెస్సులను డీఆర్‌డీవో సాయాగౌడ్ అందజేశారు. వైస్ ఎంపీపీ ఇమ్రాన్, ఎంపీటీసీ సంజీవ్, ఏపీఎం సాయిలు, ఐకేపీ గ్రామ కో–ఆర్డినేటర్లు, హెడ్‌మాస్టర్లు, టీచర్లు ఉన్నారు.


దర్జాగా విద్యుత్ చౌర్యం

- నాగారం సెక్షన్ పరిధిలోనే అధికం
- పర్యవేక్షణ చేయని అధికారులు

నిజామాబాద్ నాగారం: నగరంలోని నాగారం సెక్షన్ పరిధిలో విద్యుత్ చౌర్యం దర్జాగా సాగుతోంది. అక్రమ విద్యుత్ కనెక్షన్లు, విద్యుత్ చౌర్యం, ఇష్టారాజ్యంగ మీటర్ల పంపిణీ, ఎస్టిమేషన్ లేకుండానే స్తంభాల మార్పు వంటివి నాగారం సెక్షన్‌లో అధికంగా జరుగుతున్నాయి. అయినా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో విద్యుత్ శాఖకు తీవ్ర నష్టం వాటిల్లుతోంది.

ఇదీ పరిస్థితి..

నగరంలోని నాగారం సెక్షన్ పరిధిలో విద్యుత్ వైర్లపై అక్రమంగా సర్వీస్ వైర్లకు కొండ్లు తగిలించి విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నారు. నాగారం సెక్షన్ పరిధిలోని దొడ్డి కొమురయ్య తదితర కాలనీలో ఎటు చూసినా విద్యుత్ వైర్లపై అక్రమంగా తగిలించిన కనెక్షన్లు కోకొల్లలుగా కనిపిస్తాయి. అలాగే గృహాలకు సంబంధించి విద్యుత్ మీటర్లు ఇష్టారాజ్యంగా ఇస్తున్నారు. ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేకున్నా పెద్ద ఎత్తున ముడుపులందుకొని మీటర్లను అధికారులు జారీ చేస్తున్నారని ఆరోపణలు వినవస్తున్నాయి. కనీస ధ్రువీకరణ పత్రాలు సరిచూసుకోవాల్సిన అధికారులు పరిశీలనను మర్చిపోయారు. విద్యుత్ స్తంభాలు మార్చాలంటే కచ్చితంగా ఎస్టిమేషన్ వేయాల్సి ఉంటుంది. అయితే నాగారం సెక్షన్‌లో ఇందుకు విరుద్ధంగా జరుగుతుంది. డబ్బులు ఇస్తే చాలు ఎలాంటి స్తంభాలైన ఎస్టిమేషన్ లేకుండానే మార్చేస్తారు. ఒక్కో స్తంభానికి ఒక్కో రేటు మాట్లాడుకొని కింది స్థాయి ఉద్యోగులు దర్జాగా మార్చేస్తున్నారు. పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు ఎవరికి వారు యమునా తీరే అన్నవిధంగా వ్యవహరిస్తున్నారు. సెక్షన్‌లో పని చేసే అధికారి పట్టించుకోకపోవడంతో కిందిస్థాయిలో పనిచేసే ఉద్యోగులు ఎలాంటి ఎస్టిమేషన్ లేకుండానే మీటర్లు, స్తంభాలు మార్చడం లాంటి పనులు చేస్తున్నారు. అయినా ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



నాగారంలో కరెంట్ తీగలకు వేసిన వైర్లు..



ఎస్టిమేషన్ లేకుండా మార్చిన విద్యుత్ స్తంభం

ఘనంగా బోనాల పండుగ



నిజామాబాద్ రూరల్: మండలంలోని ఖానాపూర్ ఒకటో డివిజన్‌లో ఆదివారం డివిజన్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పోచమ్మతల్లి, బేడిలమ్మ తల్లులకు బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు పెద్దఎత్తున బోనాలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఆలయానికి తీసుకువచ్చి అమ్మవార్లకు సమర్పించారు. ప్రత్యేక పూజలు చేసి, నైవేధ్యాలు సమర్పించారు. మొక్కులు తీర్చుకున్నారు. గ్రామ నాయకులు కోర్వ రాజేంద్ర ప్రసాద్, సతీష్, మహేందర్, సందీప్, బాజేందర్, నవీన్, సాయికుమార్, గంగాధర్, బాలు, మధు, నాగరాజు, భూలోకం, సుమన్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

దత్తాత్రేయ ఆలయ వార్షికోత్సవం

నిజామాబాద్ రూరల్: మండలంలోని మల్లారం గ్రామ శివారులోగల నిర్మలాశ్రమంలో దత్తాత్రేయ స్వామి ఆలయ వార్షికోత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. సోమవారం ఉదయం స్థాపిత మంటప పూజలు, చింతామణి గణపతి, లక్ష్మీనరసింహ, కోటి లింగేశ్వర, సంతాన నాగేంద్ర సహిత దత్తాత్రేయ మూల



మంత్ర హోమం, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆలయ అర్చకులు తెలిపారు. మంగళవారం దత్తాత్రేయ మూలమంత్ర హోమం, దత్తగాయత్రి హోమం, స్థాపిత మంటప దేవతా హోమం, పూర్ణాహుతి, మహా నైవేద్యం, మహా నీరాజనం, మహా మంత్రపుష్పం, మహాప్రసాదం (అన్నప్రసాదం) ఉంటుందని తెలిపారు. ప్రధాన అర్చకులు సాంబయ్యశాస్త్రి గురువు, దత్తాత్రేయ ఉపాసకులు ఆలయ వ్యవస్థాపకులు ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా గణపతి కల్యాణం



మోపాల్(నిజామాబాద్‌రూరల్): నగరశివారులోని బోర్గాం(పి)లోగల శ్రీలక్ష్మీ గణపతి ఆలయంలో శ్రీసూక్త సహిత శ్రీలక్ష్మి మహాయజ్ఞం ఆదివారం ముగిసింది. ఈసందర్భంగా ఆలయంలో సిద్ధిబుద్ధి గణపతి కల్యాణం వేద పండితుల మంత్రోచ్చరణముల మధ్య కనులపండువగా నిర్వహించారు. మూడురోజులపాటు నిర్వహించిన శ్రీలక్ష్మి మహాయజ్ఞం కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని ఆలయ వ్యవస్థాపకుడు, బ్రహ్మశ్రీ టీ అరుణ్‌కుమార్ శర్మ తెలిపారు. అనంతరం మహా అన్నప్రసాద వితరణ ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల కల్యాణం



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని న్యాల్‌కల్ రోడ్డు వద్ద గల కోదండ రామాలయంలో ఆదివారం సీతారామచంద్రుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ క్రోధి నామ సంవత్సర జ్యేష్ఠశుద్ధ తదియ పునర్వాసు నక్షత్ర పుష్కరాంశమున స్వామివార్ల కల్యాణం నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ వ్యవస్థాపకుడు మూడ బాలయ్య, సరోజిని, శ్రీనివాస్‌గుప్తా, సేవకులు బాలశేఖర్, సతీష్‌కుమార్, అరుణ్ కుమార్, ప్రశాంత్, ప్రవీణ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ శ్రేణుల సంబురాలు



నగరంలో స్వీట్లు తినిపించుకుంటున్న నేతలు

సుభాష్‌నగర్: భారతదేశ ప్రధాన మంత్రిగా నరేంద్రమోదీ మూడోసారి ప్రమాణ స్వీకారం చేయడంతో నగరంలో ఆదివారం బీజేపీ శ్రేణులు సంబురాలు నిర్వహించారు. ఈసందర్భంగా నగరంలోని నిఖిల్‌సాయి చౌరస్తా వద్ద పార్టీ శ్రేణులు టపాసులు కాల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ.. రానున్న ఐదేళ్లలో కేంద్రంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం, ప్రధాని మోదీ నాయకత్వంలో ప్రపంచ దేశాల్లో అన్ని రంగాల్లో దేశాన్ని నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతుందన్నారు. మోదీ మూడోసారి ప్రమాణస్వీకారం చేయడం, తెలంగాణ నుంచి ఇద్దరికి మంత్రిపదవులు లభించడంపై హర్షం వ్యక్తం చేశారు.మంత్రి పదవులు పొందిన గంగాపురం కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి న్యాలం రాజు, నాయకులు, కార్పొరేటర్లు మల్లేష్ యాదవ్, రాగి నారాయణ యాదవ్, మాస్టర్ శంకర్, బద్దం కిషన్, మీ సేవా శ్రీనివాస్, శీల శ్రీనివాస్, వెల్డింగ్ నారాయణ, ముత్యాలు, గిరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ: ప్రధానిగా నరేంద్రమోదీ మూడోసారి ప్రమాణ స్వీకారం చేసిన నేపథ్యంలో ఆదివారం రాత్రి మండలంలో బీజేపీ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. టపాసులు కాల్చి, హర్షం వ్యక్తం చేశారు. చిన్నవాల్గోట్‌లో గ్రామస్తులకు లడ్డూలు పంపిణీ చేశారు. పార్టీ మండలాధ్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, లింబాద్రి, గోవింద్, బాబురావు, గోపి, విష్ణు, గంగారెడ్డి, శంకర్, శ్రీనివాస్, అజయ్, మారుతి, లింబాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.





నగరంలో టపాసులు పేల్చి, సంబురాలు చేసుకుంటున్న నాయకులు.. సిరికొండలో..

డైట్ ప్రిన్సిపాల్‌పై విచారణ జరపాలి



సమావేశంలో మాట్లాడుతున్న గణేశ్

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని డైట్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్‌పై విచారణ చేపట్టాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీడీఎస్‌యూ) నాయకులు డిమాండ్ చేశారు. నగరంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గణేశ్ మాట్లాడారు. డైట్ ప్రిన్సిపాల్ చేసిన అక్రమాల మీద విచారణ చేపట్టాలని నెల రోజులు ముందే రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. కానీ నెల రోజులు గడుస్తున్నా ఎటువంటి విచారణ చేపట్టకపోవడం, ఆర్జేడీ, వరంగల్ పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం డైట్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ మీద చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.

సమాచారం..

దరఖాస్తుల ఆహ్వానం

డిచ్‌పల్లి(నిజామాబాద్ రూరల్): మండల కేంద్రంలోని మైనారిటీ గురుకుల పాఠశాల, కళాశాలలో వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ అర్షి ఇక్బాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జేఎల్ తెలుగు, జేఎల్ కెమిస్ట్రీ, స్టాఫ్ నర్సు పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. జేఎల్ పోస్టులకు బీఈడీ, పీజీతో పాటు మూడు సంవత్సరాల అనుభవం ఉండాలన్నారు. స్టాఫ్‌నర్సు కోసం బీఎస్సీ నర్సింగ్, ఒక సంవత్సరం అనుభవం కావాలన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు 9440140330 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

నేడు బీకేఎస్ జిల్లా కార్యాలయం ప్రారంభం

సుభాష్‌నగర్: నగరంలోని సుభాష్‌నగర్‌లోగల సాయి వెజిటెబుల్స్ సొసైటీ పక్కన భారతీయ కిసాన్ సంఘ్ (బీకేఎస్) జిల్లా కార్యాలయాన్ని సోమవారం ఉదయం 10 గంటలకు ప్రారంభించనున్నట్లు సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి కాపు వినయ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అధ్యక్షుడు నారాయణరెడ్డి అధ్యక్షతన జరిగే కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జాతీయ కార్యదర్శి కొండెల సాయిరెడ్డి, రాష్ట్ర ప్రధానకార్యదర్శి రాజారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి అంబీర్ ఆనంద్‌రావు హాజరవుతున్నారన్నారు. సంఘ సభ్యులు పెద్దసంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	200
	(కిలోకు)	లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	73,400	వెండి (కిలో)	94,000
22 క్యారెట్స్	67,710		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	30	50	గాజరుగడ్డ	30	50
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	70	90
బీరకాయ	40	70	దోసకాయ	25	40
దొండకాయ	20	40	ఆలుగడ్డ	30	40
చిక్కుడుకాయ	100	120	గోబిగడ్డ	20	40
కాకరకాయ	40	60	గోబిపువ్వు	20	40
వంకాయ	25	50	బీట్‌రూట్	20	40
పాలకూర	30	50	కరివేపాకు	50	80
మెంతికూర	50	80	చామగడ్డ	40	70
కొత్తిమీర	100	130	గోరుచిక్కుడు	50	80
పుదీనా	80	100	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



థియేటర్	స్క్రీన్	చిత్రాలు
ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)	స్క్రీన్-1	మనమే(తెలుగు)-10.50, 4.35,7.35,10.30; రక్షణ(తెలుగు)- 1.45
	స్క్రీన్-2	రక్షణ(తెలుగు)-10.25; గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి (తెలుగు)-1.30, 7.30 - సత్యభామ(తెలుగు)-4.30; భజేవాయువేగం(తెలుగు)- 10.30
	స్క్రీన్-3	లవ్‌మౌళి(తెలుగు)-10.40; బాడ్‌బాయ్స్(తెలుగు)-1.45,7.45; వెపన్(తెలుగు)-4.40; సత్యభామ(తెలుగు)-10.30
పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)	స్క్రీన్-1	మనమే(తెలుగు)-10.20, 10.20; ముంజ్య(హిందీ)-1.35; గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి(తెలుగు) -4.20; సత్యభామ(తెలుగు)-7.25
	స్క్రీన్-2	బాడ్ బాయ్స్(తెలుగు)-10.30,4.30; మనమే(తెలుగు)- 1.15,7.15; బాడ్ బాయ్స్(ఇంగ్లీష్)- 10.30
	స్క్రీన్-3	సత్యభామ(తెలుగు)-11.25 10.40; భజే వాయువేగం (తెలుగు)-2.20; వెపన్(తెలుగు)- 5.15; ముంజ్య(హిందీ)- 7.55
	స్క్రీన్ -4	గోల్డ్ నెం.1(తెలుగు)-10.30; లవ్‌మౌళి(తెలుగు)-1.20; గంగం గణేశా(తెలుగు)-4.25; రక్షణ(తెలుగు)-7.30; గ్యాంగ్ ఆఫ్ గోదావరి(తెలుగు)- 10.30
దేవి		గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి (తెలుగు)
నటరాజ్		రక్షణ(తెలుగు)-11.00 6.00; వెపన్(తెలుగు)-2.00 9.00
విజయ్		మనమే (తెలుగు)

గుంతల దారిలో వెళ్లేదెలా?



మోడల్ స్కూల్‌కు వెళ్లే దారిలో ఏర్పడ్డ గుంతలు



నల్లగుట్ట తండాకు వెళ్లే రోడ్డులో..

- అధ్వానంగా జక్రాన్‌పల్లి–నల్లగుట్టతండా రోడ్డు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు

జక్రాన్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): మండలంలోని జక్రాన్‌పల్లి నుంచి నల్లగుట్ట తండాకు వెళ్లే రోడ్డు అధ్వానంగా మారింది. అడుగడుకుకు గుంతలు ఉండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జక్రాన్‌పల్లి నుంచి నల్లగుట్ట తండాకు వెళ్లే రోడ్డులోనే మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలు ఉన్నాయి. మోడల్ స్కూల్‌కు విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో ఆటోలోనే ప్రయాణిస్తుంటారు. కానీ రోడ్డు గుంతలమయంగా మారడంతో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం సంభవిస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఈ రోడ్డులో ఎక్కువగా మూలమలుపులు ఉండడంతోపాటు గుంతలు ఉండటంతో ఇరు పాఠశాలలకు వెళ్లే విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, నల్లగుట్ట తండావాసులు, అటువైపు పంట పొలాలు ఉన్న రైతులు అనేక అవస్థలు పడాల్సి వస్తోంది. రోడ్డు బాగాలేకపోవడంతో వాహనదారులు ఈ రోడ్డు వెంట ప్రయాణించాలంటేనే జంకుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి రోడ్డును బాగు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

మరమ్మతులు చేపట్టాలి..



త్వరలోనే పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. ఆటోలో ప్రతి రోజు మోడల్ స్కూల్‌కు విద్యార్థులను తీసుకువెళ్తుంటాను. కానీ రోడ్డు బాగా లేకపోవడంతో విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. అధికారులు స్పందించి గుంతల రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి. –శివ, ఆటో డ్రైవర్, చాంద్‌మియాబాగ్

నిధులు మంజూరు చేయాలి..



జక్రాన్‌పల్లి నుంచి నల్లగుట్ట తండా వరకు ఐదు కిలోమీటర్ల రోడ్డులో ఎన్నో గుంతలు ఉన్నాయి. రోడ్డు వెంట మూలమలుపులు కూడా ఉన్నాయి. దీంతో ప్రమాదాలు జరగడానికి ఎక్కువగా ఆస్కారం ఉంది. వెంటనే అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులకు అవసరమైన నిధులను మంజూరు చేయాలి.

–లక్ష్మణ్, జక్రాన్‌పల్లి

రేషన్ బియ్యం కోసం నిరీక్షణ

డొంకేశ్వర్(ఆర్మూర్): రేషన్ బియ్యం కోసం లబ్ధిదారులు రేషన్ దుకాణాల వద్ద నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. డొంకేశ్వర్ మండలంలోని పలు గ్రామాల్లో రేషన్ పంపిణీ ఆలస్యంగా జరుగుతోంది. డీలర్లు తమకు నచ్చిన సమయానికి వచ్చి దుకాణాలను తెరుస్తున్నారు. దీంతో బియ్యం కోసం ఎదురుచూసిన లబ్ధిదారులు దుకాణాల వద్ద క్యూ కడుతున్నారు. వెంట తెచ్చుకున్న సంచులను వరుస క్రమంలో పెట్టి గంటల కొద్దీ వేచి చూస్తున్నారు. మండలంలో రెవెన్యూ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో రేషన్ దుకాణాల నిర్వహణ గాడి తప్పుతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు.



యూనిఫామ్స్ పరిశీలన

రుద్రూర్: ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం మహిళ సంఘాల ఆధ్వర్యంలో తయారు చేస్తున్న యూనిఫాంలను డీఆర్‌డీవో సాయాగౌడ్ పరిశీలించారు. రుద్రూర్ ఐకేపీ కార్యాలయాన్ని ఆదివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ ఉన్న స్కూల్ యూనిఫాంలను పరిశీలించారు. సిద్ధంగా ఉన్న దుస్తులను బాలికల హైస్కూల్, ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాల హెడ్‌మాస్టర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులకు అందజేశారు. మండల విద్యాధికారి శాంతకుమారి, డీపీఎం రాచయ్య, ఐకేపీ ఏపీఎం భాస్కర్, సీసీలు ఉన్నారు.

వాస్తవ చరిత్రను భావితరాలకు అందించాలి



సుభాష్‌నగర్: దేశ చరిత్ర పుస్తకాల్లో రాసిన అనేక అసత్యాలు, నిరాధారమైన సంఘటనలను సరిచేస్తూ ఆధారాలతో కూడిన వాస్తవ చరిత్రను భావితరాలకు అందించాలని, ఇందుకోసం ఇతిహాస సంకలన సమితి భుజాన వేసుకొని విజయవంతంగా పని చేస్తుందని ఇతిహాస సంకలన సమితి జాతీయ సంఘటన కార్యదర్శి బాలముకుంద పాండే తెలిపారు. హైదరాబాద్‌లోని ఇతిహాస సంకలన సమితి రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం సంస్థ వార్షిక యోజన సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఇందూరు జిల్లా ప్రతినిధులుగా విశ్రాంత ఆచార్యులు నరేష్ కుమార్, సంస్థ జిల్లా ప్రధాన కార్యదర్శి కందకుర్తి ఆనంద్ హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా బాలముకుంద పాండే హాజరై, మాట్లాడారు. ఔత్సాహిక చరిత్ర పరిశోధకుల సమావేశాలు ప్రతి జిల్లాలో నిర్వహించాలని, జిల్లా చరిత్రను పుస్తక రూపంలోకి తీసుకొచ్చి తమ ప్రాంత ఔన్నత్యాన్ని తెలుసుకునే విధంగా భావితరాలకు చరిత్రను అందించాలని ఆయన సూచించారు. సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు, ఉస్మానియా విశ్వవిద్యాలయ విశ్రాంత రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కిషన్‌రావు, సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్, రాజహంస, మనోహర్‌రావు ఉన్నారు.

క్లుప్తంగా

ప్రతిభ పురస్కారాల ప్రదానం



నిజామాబాద్‌నాగారం: నగరంలోని ఆదర్శన గర్ మేరు భవనంలో ఆదివారం 'మేవా' మేరు ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలువురు విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు ప్రదానం చేశారు. ఇటీవల వెలువడిన 10వ తరగతి, ఇంటర్మీడియట్‌లో అత్యధిక మార్కులు సాధించిన 24మంది మేరు విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందజేసి శాలువలతో సన్మానించారు. మేవా అధ్యక్షుడు కీర్తి సుదర్శన్, జిల్లా మేరు సంఘ అధ్యక్షుడు హన్మంతరావు, పోల్కం గంగాకిషన్, కొట్టూరు దేవదాస్, కొట్టూరు చంద్రకాంత్, మంతెన దశరథ్, ఎన్ను సుదర్శన్, దీకొండ సుధీర్, రాయి మోహన్, మాడిషెట్టి లక్ష్మణ్, దర్పస్తు గంగాధర్, అనిల్ ప్రసాద్, రాజులదేవ్ భాస్కర్, బుర్ర సాయిబాబా, కొట్టూరు శ్రీనివాస్, కొత్తకొండ సుజాత, సూర్యప్రకాష్, దీకొండ తిరుపతి, కొట్టూరు గంగాధర్ పాల్గొన్నారు.

'లయన్స్ క్లబ్ ఇందూర్'కు అవార్డులు



నిజామాబాద్‌నాగారం: నగర శివారులోని అమృత గార్డెన్స్‌లో ఆదివారం 2023–24 సంవత్సరానికి గాను ఉత్తమ సేవలందించిన లయన్స్ క్లబ్‌కు లయన్స్ డిస్ట్రిక్ట్ 320 డీ ఆధ్వర్యంలో జిల్లా గవర్నర్ లక్ష్మి జిల్లాస్థాయి అవార్డులు ప్రధానం చేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్‌కు అత్యుత్తమ క్లబ్ అవార్డు దక్కింది. ఉత్తమ అధ్యక్షుడిగా జిల్కర్ విజయానంద్, కార్యదర్శిగా చింతల గంగాదాస్, జోన్ ఆఫీసర్‌గా రమేష్ బాబు అవార్డు సాధించారు. జిల్లా కేబినెట్ ఆఫీసర్లు దీకొండ యాదగిరి, లక్ష్మి నారాయణ, కరిపె రవీందర్, గురుప్రసాద్, టిసత్యనారాయణలు వివిధ విభాగాలలో అవార్డులు కైవసం చేసుకున్నారు. ఉమెన్ ఎంపవర్మెంట్, పేషెంట్ సపోర్ట్, హంగర్ రిలీఫ్, స్కూల్ సపోర్ట్, అవేర్‌నెస్ కార్యక్రమాల నిర్వహణ తదితర సేవా విభాగాల్లో ఇందూరు క్లబ్‌కు అవార్డులు దక్కాయి. జిల్లా అదనపు గవర్నర్లు నగేష్, అమర్నాథ్, క్లబ్ ప్రతినిధులు విజయానంద్, యాదగిరి, గంగాదాస్, భజరంగ్‌దేవల్, గర్దాస్ శంకర్ పాల్గొన్నారు

నేడు రైతు సమస్యలపై సదస్సు



ఖలీల్‌వాడి: హైదరాబాద్‌లో సోమవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రైతు సమస్యలపై సదస్సు నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది వెంకట్రాములు తెలిపారు. నగరంలోని నాందేవ్‌వాడలోని సీపీఎం కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సదస్సు కారణంగా జిల్లాలో జూన్ 9, 10తేదీలలో జరిగే రాష్ట్ర కమిటీ సమావేశాలను ఈ నెల 23, 24లో నిర్వహిస్తామన్నారు. ఖరీఫ్ సీజన్‌లో వ్యవసాయ పనులు ప్రారంభం కావడంతో రైతు కూలీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడానికి సోమవారం సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సదస్సుకు గ్రామీణ అభివృద్ధి శాఖ, పంచాయతీరాజ్ శాఖ మాత్యులు సీతక్క, వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వెంకట్, రాష్ట్ర అధ్యక్షుడు నాగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్రాములు, ప్రసాద్, బొప్పని పద్మ హాజరవుతున్నారన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు గోశం లక్ష్మి, సహాయ కార్యదర్శి నాగుల గోవర్ధన్, సాయిలు, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

నీట్ పేపర్ లీకేజ్‌పై విచారణ జరపాలి

నిజామాబాద్‌అర్బన్: నీట్ పరీక్ష ఫలితాలపై అనేక అనుమానాలు వెలువడుతున్న తరుణంలో పరీక్ష నిర్వహించిన తీరుపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం డిమాండ్ చేశారు. నగరంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల ప్రకటించిన ఫలితాల్లో అనేక అవకతవకలు జరిగాయని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారన్నారు. తక్షణమే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి పరీక్ష రాసిన మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

స్కూల్ డ్రెస్సుల పంపిణీ

ఎడపల్లి(బోధన్): జాన్కంపేట్, నెహ్రూనగర్‌లోని ప్రాథమిక పాఠశాలలతో పాటు హైస్కూల్‌లోని విద్యార్థులకు ఆదివారం స్కూల్ డ్రెస్సులను డీఆర్‌డీవో సాయాగౌడ్ అందజేశారు. వైస్ ఎంపీపీ ఇమ్రాన్, ఎంపీటీసీ సంజీవ్, ఏపీఎం సాయిలు, ఐకేపీ గ్రామ కో-ఆర్డినేటర్లు, హెడ్‌మాస్టర్లు, టీచర్లు ఉన్నారు.


దర్జాగా విద్యుత్ చౌర్యం

- నాగారం సెక్షన్ పరిధిలోనే అధికం
- పర్యవేక్షణ చేయని అధికారులు

నిజామాబాద్ నాగారం: నగరంలోని నాగారం సెక్షన్ పరిధిలో విద్యుత్ చౌర్యం దర్జాగా సాగుతోంది. అక్రమ విద్యుత్ కనెక్షన్లు, విద్యుత్ చౌర్యం, ఇష్టరాజ్యాంగ మీటర్ల పంపిణీ, ఎస్టిమేషన్ లేకుండానే స్తంభాల మార్పు వంటివి నాగారం సెక్షన్‌లో అధికంగా జరుగుతున్నాయి. అయినా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో విద్యుత్ శాఖకు తీవ్ర నష్టం వాటిల్లుతోంది.

ఇదీ పరిస్థితి..

నగరంలోని నాగారం సెక్షన్ పరిధిలో విద్యుత్ వైర్లపై అక్రమంగా సర్వీస్ వైర్లకు కొండ్లు తగిలించి విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నారు. నాగారం సెక్షన్ పరిధిలోని దొడ్డి కొమురయ్య తదితర కాలనీలో ఎటు చూసినా విద్యుత్ వైర్లపై అక్రమంగా తగిలించిన కనెక్షన్లు కోకొల్లలుగా కనిపిస్తాయి. అలాగే గృహాలకు సంబంధించి విద్యుత్ మీటర్లు ఇష్టారాజ్యంగా ఇస్తున్నారు. ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేకున్నా పెద్ద ఎత్తున ముడుపులందుకొని మీటర్లను అధికారులు జారీ చేస్తున్నారని ఆరోపణలు వినవస్తున్నాయి. కనీస ధ్రువీకరణ పత్రాలు సరిచూసుకోవాల్సిన అధికారులు పరిశీలనను మర్చిపోయారు. విద్యుత్ స్తంభాలు మార్చాలంటే కచ్చితంగా ఎస్టిమేషన్ వేయాల్సి ఉంటుంది. అయితే నాగారం సెక్షన్‌లో ఇందుకు విరుద్ధంగా జరుగుతుంది. డబ్బులు ఇస్తే చాలు ఎలాంటి స్తంభాలైన ఎస్టిమేషన్ లేకుండానే మార్చేస్తారు. ఒక్కో స్తంభానికి ఒక్కో రేటు మాట్లాడుకొని కింది స్థాయి ఉద్యోగులు దర్జాగా మార్చేస్తున్నారు. పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు ఎవరికి వారు యమునా తీరే అన్నవిధంగా వ్యవహరిస్తున్నారు. సెక్షన్‌లో పని చేసే అధికారి పట్టించుకోకపోవడంతో కిందిస్థాయిలో పనిచేసే ఉద్యోగులు ఎలాంటి ఎస్టిమేషన్ లేకుండానే మీటర్లు, స్తంభాలు మార్చడం లాంటి పనులు చేస్తున్నారు. అయినా ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



నాగారంలో కరెంట్ తీగలకు వేసిన వైర్లు..



ఎస్టిమేషన్ లేకుండా మార్చిన విద్యుత్ స్తంభం

ఘనంగా బోనాల పండుగ



నిజామాబాద్ రూరల్: మండలంలోని ఖానాపూర్ ఒకటో డివిజన్‌లో ఆదివారం డివిజన్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పోచమ్మతల్లి, బేడిలమ్మ తల్లులకు బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు పెద్దఎత్తున బోనాలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఆలయానికి తీసుకువచ్చి అమ్మవార్లకు సమర్పించారు. ప్రత్యేక పూజలు చేసి, నైవేద్యాలు సమర్పించారు. మొక్కులు తీర్చుకున్నారు. గ్రామ నాయకులు కోర్వ రాజేంద్ర ప్రసాద్, సతీష్, మహేందర్, సందీప్, బాజేందర్, నవీన్, సాయికుమార్, గంగాధర్, బాలు, మధు, నాగరాజు, భూలోకం, సుమన్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

దత్తాత్రేయ ఆలయ వార్షికోత్సవం

నిజామాబాద్ రూరల్: మండలంలోని మల్లారం గ్రామ శివారులోగల నిర్మలాశ్రమంలో దత్తాత్రేయ స్వామి ఆలయ వార్షికోత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. సోమవారం ఉదయం స్థాపిత మంటప పూజలు, చింతామణి గణపతి, లక్ష్మీనరసింహ, కోటి లింగేశ్వర, సంతాన నాగేంద్ర సహిత దత్తాత్రేయ మూలమంత్ర హోమం, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆలయ అర్చకులు తెలిపారు. మంగళవారం దత్తాత్రేయ మూలమంత్ర హోమం, దత్తగాయత్రి హోమం, స్థాపిత మంటప దేవతా హోమం, పూర్ణాహుతి, మహా నైవేద్యం, మహా నీరాజనం, మహా మంత్రపుష్పం, మహా ప్రసాదం (అన్నప్రసాదం) ఉంటుందని తెలిపారు. ప్రధాన అర్చకులు సాంబయ్యశాస్త్రి గురువు, దత్తాత్రేయ ఉపాసకులు ఆలయ వ్యవస్థాపకులు ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



కనులపండువగా గణపతి కల్యాణం



మోపాల్(నిజామాబాద్‌రూరల్): నగరశివారులోని బోర్గాం(పి)లోగల శ్రీలక్ష్మీ గణపతి ఆలయంలో శ్రీసూక్త సహిత శ్రీలక్ష్మి మహాయజ్ఞం ఆదివారం ముగిసింది. ఈసందర్భంగా ఆలయంలో సిద్ధిబుద్ధి గణపతి కల్యాణం వేద పండితుల మంత్రోచ్ఛరణముల మధ్య కనులపండువగా నిర్వహించారు. మూడురోజులపాటు నిర్వహించిన శ్రీలక్ష్మి మహాయజ్ఞం కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని ఆలయ వ్యవస్థాపకుడు, బ్రహ్మశ్రీ టీ అరుణ్‌కుమార్ శర్మ తెలిపారు. అనంతరం మహా అన్నప్రసాద వితరణ ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల కల్యాణం



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని న్యాల్‌కల్ రోడ్డు వద్ద గల కోదండ రామాలయంలో ఆదివారం సీతారామచంద్రుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ క్రోధి నామ సంవత్సర జ్యేష్ఠశుద్ధ తదియ పునర్వాసు నక్షత్ర పుష్కరాంశమున స్వామివార్ల కల్యాణం నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ వ్యవస్థాపకుడు మూడ బాలయ్య, సరోజిని, శ్రీనివాస్‌గుప్తా, సేవకులు బాలశేఖర్, సతీష్‌కుమార్, అరుణ్ కుమార్, ప్రశాంత్, ప్రవీణ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ శ్రేణుల సంబురాలు

సుభాష్‌నగర్: భారతదేశ ప్రధాన మంత్రిగా నరేంద్రమోదీ మూడోసారి ప్రమాణ స్వీకారం చేయడంతో నగరంలో ఆదివారం బీజేపీ శ్రేణులు సంబురాలు నిర్వహించారు. ఈసందర్భంగా నగరంలోని నిఖిల్‌సాయి చౌరస్తా వద్ద పార్టీ శ్రేణులు టపాసులు కాల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ.. రానున్న ఐదేళ్లలో కేంద్రంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం, ప్రధాని మోదీ నాయకత్వంలో ప్రపంచ దేశాల్లో అన్ని రంగాల్లో దేశాన్ని నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతుందన్నారు. మోదీ మూడోసారి ప్రమాణస్వీకారం చేయడం, తెలంగాణ నుంచి ఇద్దరికి మంత్రిపదవులు లభించడంపై హర్షం వ్యక్తం చేశారు.మంత్రి పదవులు పొందిన గంగాపురం కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి న్యాలం రాజు, నాయకులు, కార్పొరేటర్లు మల్లేష్ యాదవ్, రాగి నారాయణ యాదవ్, మాస్టర్ శంకర్, బద్దం కిషన్, మీ సేవా శ్రీనివాస్, శీల శ్రీనివాస్, వెల్డింగ్ నారాయణ, ముత్యాలు, గిరిబాబు, తదితరులు పాల్గొన్నారు.



నగరంలో స్వీట్లు తినిపించుకుంటున్న నేతలు

సిరికొండ: ప్రధానిగా నరేంద్రమోదీ మూడోసారి ప్రమాణ స్వీకారం చేసిన నేపథ్యంలో ఆదివారం రాత్రి మండలంలో బీజేపీ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. టపాసులు కాల్చి, హర్షం వ్యక్తం చేశారు. చిన్నవాల్గోట్‌లో గ్రామస్తులకు లడ్డూలు పంపిణీ చేశారు. పార్టీ మండలాధ్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, లింబాద్రి, గోవింద్, బాబురావు, గోపి, విష్ణు, గంగారెడ్డి, శంకర్, శ్రీనివాస్, అజయ్, మారుతి, లింబాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.





నగరంలో టపాసులు పేల్చి, సంబురాలు చేసుకుంటున్న నాయకులు.. సిరికొండలో..

డైట్ ప్రిన్సిపాల్‌పై విచారణ జరపాలి



సమావేశంలో మాట్లాడుతున్న గణేశ్

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని డైట్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్‌పై విచారణ చేపట్టాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీడీఎస్‌యూ) నాయకులు డిమాండ్ చేశారు. నగరంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గణేశ్ మాట్లాడారు. డైట్ ప్రిన్సిపాల్ చేసిన అక్రమాల మీద విచారణ చేపట్టాలని నెల రోజులు ముందే రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. కానీ నెల రోజులు గడుస్తున్నా ఎటువంటి విచారణ చేపట్టకపోవడం, ఆర్జేడీ, వరంగల్ పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం డైట్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ మీద చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.

సమాచారం..

దరఖాస్తుల ఆహ్వానం

డిచ్‌పల్లి(నిజామాబాద్ రూరల్): మండల కేంద్రంలోని మైనారిటీ గురుకుల పాఠశాల, కళాశాలలో వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ అర్షి ఇక్బాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జేఎల్ తెలుగు, జేఎల్ కెమిస్ట్రీ, స్టాఫ్ నర్సు పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. జేఎల్ పోస్టులకు బీఈడీ, పీజీతో పాటు మూడు సంవత్సరాల అనుభవం ఉండాలన్నారు. స్టాఫ్‌నర్సు కోసం బీఎస్సీ నర్సింగ్, ఒక సంవత్సరం అనుభవం కావాలన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు 9440140330 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

నేడు బీకేఎస్ జిల్లా కార్యాలయం ప్రారంభం

సుభాష్‌నగర్: నగరంలోని సుభాష్‌నగర్‌లోగల సాయి వెజిటెబుల్స్ సొసైటీ పక్కన భారతీయ కిసాన్ సంఘ్ (బీకేఎస్) జిల్లా కార్యాలయాన్ని సోమవారం ఉదయం 10 గంటలకు ప్రారంభించనున్నట్లు సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి కాపు వినయ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అధ్యక్షుడు నారాయణరెడ్డి అధ్యక్షతన జరిగే కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జాతీయ కార్యదర్శి కొండెల సాయిరెడ్డి, రాష్ట్ర ప్రధానకార్యదర్శి రాజారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి అంబీర్ ఆనంద్‌రావు హాజరవుతున్నారన్నారు. సంఘ సభ్యులు పెద్దసంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	200
	(కిలోకు)	లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	73,400	వెండి (కిలో)	94,000
22 క్యారెట్స్	67,710	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	30	50	గాజరుగడ్డ	30	50
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	70	90
బీరకాయ	40	70	దోసకాయ	25	40
దొండకాయ	20	40	ఆలుగడ్డ	30	40
బీర్నీసుకాయ	100	120	గోబిగడ్డ	20	40
కాకరకాయ	40	60	గోబిపువ్వు	20	40
వంకాయ	25	50	బీట్‌రూట్	20	40
పాలకూర	30	50	కరివేపాకు	50	80
మెంతికూర	50	80	చామగడ్డ	40	70
కొత్తిమీర	100	130	గోరుచిక్కుడు	50	80
పుదీనా	80	100	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	మనమే(తెలుగు)-10.50, 4.35,7.35,10.30 రక్షణ(తెలుగు)- 1.45
స్క్రీన్-2	రక్షణ(తెలుగు)-10.25 గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి (తెలుగు)-1.30 7.30 - సత్యభామ(తెలుగు)-4.30 భజేవాయువేగం(తెలుగు)- 10.30
స్క్రీన్-3	లవ్‌మౌళి(తెలుగు)-10.40 బాడ్‌బాయ్స్(తెలుగు)-1.45,7.45 వెపన్(తెలుగు)-4.40 సత్యభామ(తెలుగు)-10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	మనమే(తెలుగు)-10.20, 10.20 ముంజ్య(హిందీ)-1.35 గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి(తెలుగు) -4.20 సత్యభామ(తెలుగు)-7.25
స్క్రీన్-2	బాడ్ బాయ్స్(తెలుగు)-10.30,4.30 మనమే(తెలుగు)- 1.15,7.15 బాడ్ బాయ్స్(ఇంగ్లీష్)- 10.30
స్క్రీన్-3	సత్యభామ(తెలుగు)-11.25 10.40 భజే వాయువేగం (తెలుగు)-2.20 వెపన్(తెలుగు)- 5.15 ముంజ్య(హిందీ)- 7.55
స్క్రీన్ -4	గోల్డ్ నెం.1(తెలుగు)-10.30 లవ్‌మౌళి(తెలుగు)-1.20 గంగం గణేశా(తెలుగు)-4.25 రక్షణ(తెలుగు)-7.30 గ్యాంగ్ ఆఫ్ గోదావరి(తెలుగు)- 10.30
దేవి	గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి (తెలుగు)
నటరాజ్	రక్షణ(తెలుగు)-11.00 6.00 వెపన్(తెలుగు)-2.00 9.00
విజయ్	మనమే (తెలుగు)

గుంతల దారిలో వెళ్లేదెలా?



మోడల్ స్కూల్‌కు వెళ్లే దారిలో ఏర్పడ్డ గుంతలు



నల్లగుట్ట తండాకు వెళ్లే రోడ్డులో..

- అధ్వానంగా జక్రాన్‌పల్లి-నల్లగుట్టతండా రోడ్డు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు

జక్రాన్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): మండలంలోని జక్రాన్‌పల్లి నుంచి నల్లగుట్ట తండాకు వెళ్లే రోడ్డు అధ్వానంగా మారింది. అడుగడుగుకు గుంతలు ఉండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జక్రాన్‌పల్లి నుంచి నల్లగుట్ట తండాకు వెళ్లే రోడ్డులోనే మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలు ఉన్నాయి. మోడల్ స్కూల్‌కు విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో ఆటోలోనే ప్రయాణిస్తుంటారు. కానీ రోడ్డు గుంతలమయంగా మారడంతో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం సంభవిస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఈ రోడ్డులో ఎక్కువగా మూలమలుపులు ఉండడంతోపాటు గుంతలు ఉండటంతో ఇరు పాఠశాలలకు వెళ్లే విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, నల్లగుట్ట తండావాసులు, అటువైపు పంట పొలాలు ఉన్న రైతులు అనేక అవస్థలు పడాల్సి వస్తోంది. రోడ్డు బాగాలేకపోవడంతో వాహనదారులు ఈ రోడ్డు వెంట ప్రయాణించాలంటేనే జంకుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి రోడ్డును బాగు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

మరమ్మతులు చేపట్టాలి..



త్వరలోనే పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. ఆటోలో ప్రతి రోజు మోడల్ స్కూల్‌కు విద్యార్థులను తీసుకువెళ్తుంటాను. కానీ రోడ్డు బాగా లేకపోవడంతో విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. అధికారులు స్పందించి గుంతల రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి. –శివ, ఆటో డ్రైవర్, చాంద్‌మియాబాగ్

నిధులు మంజూరు చేయాలి..



జక్రాన్‌పల్లి నుంచి నల్లగుట్ట తండా వరకు ఐదు కిలోమీటర్ల రోడ్డులో ఎన్నో గుంతలు ఉన్నాయి. రోడ్డు వెంట మూలమలుపులు కూడా ఉన్నాయి. దీంతో ప్రమాదాలు జరగడానికి ఎక్కువగా ఆస్కారం ఉంది. వెంటనే అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులకు అవసరమైన నిధులను మంజూరు చేయాలి. –లక్ష్మణ్, జక్రాన్‌పల్లి

రేషన్ బియ్యం కోసం నిరీక్షణ



డొంకేశ్వర్(ఆర్మూర్): రేషన్ బియ్యం కోసం లబ్ధిదారులు రేషన్ దుకాణాల వద్ద నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. డొంకేశ్వర్ మండలంలోని పలు గ్రామాల్లో రేషన్ పంపిణీ ఆలస్యంగా జరుగుతోంది. డీలర్లు తమకు నచ్చిన సమయానికి వచ్చి దుకాణాలను తెరుస్తున్నారు. దీంతో బియ్యం కోసం ఎదురుచూసిన లబ్ధిదారులు దుకాణాల వద్ద క్యూ కడుతున్నారు. వెంట తెచ్చుకున్న సంచులను వరుస క్రమంలో పెట్టి గంటల కొద్దీ వేచి చూస్తున్నారు. మండలంలో రెవెన్యూ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో రేషన్ దుకాణాల నిర్వహణ గాడి తప్పుతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

యూనిఫామ్స్ పరిశీలన

రుద్రూర్: ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం మహిళ సంఘాల ఆధ్వర్యంలో తయారు చేస్తున్న యూనిఫాంలను డీఆర్‌డీవో సాయాగౌడ్ పరిశీలించారు. రుద్రూర్ ఐకేపీ కార్యాలయాన్ని ఆదివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ ఉన్న స్కూల్ యూనిఫాంలను పరిశీలించారు. సిద్ధంగా ఉన్న దుస్తులను బాలికల హైస్కూల్, ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాల హెడ్‌మాస్టర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులకు అందజేశారు. మండల విద్యాధికారి శాంతకుమారి, డీపీఎం రాచయ్య, ఐకేపీ ఏపీఎం భాస్కర్, సీసీలు ఉన్నారు.

వాస్తవ చరిత్రను భావితరాలకు అందించాలి



సుభాష్‌నగర్: దేశ చరిత్ర పుస్తకాల్లో రాసిన అనేక అసత్యాలు, నిరాధారమైన సంఘటనలను సరిచేస్తూ ఆధారాలతో కూడిన వాస్తవ చరిత్రను భావితరాలకు అందించాలని, ఇందుకోసం ఇతిహాస సంకలన సమితి భుజాన వేసుకొని విజయవంతంగా పని చేస్తుందని ఇతిహాస సంకలన సమితి జాతీయ సంఘటన కార్యదర్శి బాలముకుందు పాండే తెలిపారు. హైదరాబాద్‌లోని ఇతిహాస సంకలన సమితి రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం సంస్థ వార్షిక యోజన సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఇందూరు జిల్లా ప్రతినిధులుగా విశ్రాంత ఆచార్యులు నరేష్ కుమార్, సంస్థ జిల్లా ప్రధాన కార్యదర్శి కందకుర్తి ఆనంద్ హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా బాలముకుందు పాండే హాజరై, మాట్లాడారు. ఔత్సాహిక చరిత్ర పరిశోధకుల సమావేశాలు ప్రతి జిల్లాలో నిర్వహించాలని, జిల్లా చరిత్రను పుస్తక రూపంలోకి తీసుకొచ్చి తమ ప్రాంత ఔన్నత్యాన్ని తెలుసుకునే విధంగా భావితరాలకు చరిత్రను అందించాలని ఆయన సూచించారు. సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు, ఉస్మానియా విశ్వవిద్యాలయ విశ్రాంత రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కిషన్‌రావు, సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్, రాజహంస, మనోహర్‌రావు ఉన్నారు.